**ఇండియా గెజెట్‌లో ప్రచురించడం కోసం అసాధారణ**

**పార్ట్ 1 సెక్షన్ 1**

**భారత ప్రభుత్వం**

**ఆర్థికమంత్రిత్వశాఖ**

**ఆర్థిక సేవల శాఖ**

**న్యూఢిల్లీ 17 ఆగష్టు 2015**

**ప్రకటన**

ఎఫ్.నెం. 16/1/2015 – పిఆర్ – భారత ప్రభుత్వం 2015–16 బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా అటల్ పెన్షన్ యోజన (ఎపివై) అమలు చేయాలని నిశ్చయించింది. ఇది బీదలకు, అవకాశాలు లేనివారికి ఉద్దేశించిన ఫిక్సెడ్ పింఛను పథకం. వారు చెల్లించే మొత్తం, కాల పరిమితిని బట్టి వారికి పింఛను లభిస్తుంది.

1. అటల్ పింఛను పథకం ముఖ్యంగా అసంఘటిత రంగంలోని పౌరులు, నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో చేరిన వారికి ఉద్దేశించబడినది. దీనిని పి.ఎఫ్.ఆర్.డి.ఎ నిర్వహిస్తుంది. దేశంలోని అర్హులైన వారందరూ ఈ పథకంలో చేరవచ్చు. పౌరులు ఎపివైలో చేరిన వయస్సుని బట్టి, వారు చెల్లించిన మొత్తాన్ని బట్టి 60 ఏళ్ళు నిండినపుడు వారికి నెలనెలా కచ్చితంగా కనీస పింఛను రూ. 1000 గాని, రూ. 2000 గాని, రూ. 3000 గాని, రూ. 4000గాని, రూ. 5000 గాని చెల్లించడం జరుగుతుంది. ఎపివైలో చేరడానికి కనిష్ఠ వయస్సు 18 ఏళ్ళు గరిష్ఠ వయస్సు 40 ఏళ్ళు. ఎపివైలో చేరేవారు కనీసం 20 ఏళ్ళ కాల పరిమితి లేదా అంతకన్నా ఎక్కువకాలం జమచేయవలసి ఉంటుంది. ఎపివైని 1జూన్,2015 నుంచి అమలు చేస్తున్నారు.

**2. ఎపివై వల్ల ప్రయోజనం**

2.1. చందాదారు 18 నుంచి 40 ఏళ్ళ వయస్సు మధ్యలో చేరి డబ్బు జమ చేసినట్లయితే, హామీ ఇచ్చిన కనీస పింఛను రూ. 1000 నుంచి రూ. 5000 వరకు చందాదారుకు ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకంలో చేరే వారి వయస్సును బట్టి జమచేయవలసిన మొత్తము మారుతూ ఉంటుంది. చిన్న వయస్సులో చేరేవారికి జమచేయాల్సిన మొత్తం తక్కువగా ఉంటుంది. ఆలస్యంగా చేరేవారికి ఈ మొత్తం ఎక్కువగా ఉంటుంది.

2.2 అటల్ పెన్షన్ యోజన ద్వారా వచ్చే కనీస పింఛను ప్రయోజనానికి ప్రభుత్వం హామీ ఇస్తుంది. అంటే ఒక వేళ పింఛను చందా పై వచ్చే ప్రయోజనం, హామీ ఇచ్చిన ప్రయోజనం కన్న తక్కువైతే చందా కట్టిన కాలం తర్వాత, ప్రభుత్వం ఆ తక్కువను భరించి కనీసంగా హామీగా ఇచ్చిన పింఛను చెల్లిస్తుంది. ఒకవేళ కనీస హామీ పింఛను కన్న పింఛను చందా వల్ల వచ్చే ప్రయోజనం ఎక్కువైతే, ఆ ఎక్కువ మొత్తాన్ని చందాదారు ఖాతాకు జమచేయడం జరుగుతుంది. అందువలన చందాదారుకు ఈ పథకం వలన అధిక ప్రయోజనాలు లభిస్తాయి. ప్రభుత్వం కూడా మొత్తం జమచేసిన దానిలో 50% కాని రూ. 1000/–ని గాని ఏది తక్కువైతే అది ప్రతి సంవత్సరం అర్హులైన చందాదారు సహ చందాగా ఎపివై ఖాతాలో జమచేస్తుంది.

2.3 ఎపివై కింద చందాదారుకు నేషనల్ పెన్సన్ సిస్టమ్‌లో లానే పన్ను రాయితీ లభిస్తుంది. దీనికోసం ఆదాయ పన్ను చట్టం, 1961 క్రింద ప్రత్యేక ప్రకటన జారీ చేయడం జరుగుతుంది.

**3. ఎపివైకి అర్హత**

ఈ పథకంలో 2015డిసెంబర్ లోపు చేరిన అర్హులైన చందాదారులకు కేంద్ర ప్రభుత్వము చందాదారుడు జమచేసిన మొత్తములో 50%గాని లేదా రూ. 1000/–లు గాని ప్రతి సంవత్సరం ఏది తక్కువయితే అది సహచందాగా 5 సం॥ల పాటు అంటే 2015–16 ఆర్థిక సం॥ నుండి 2019–2020 వరకు చందాదారు ఎపివై ఖాతాలో జమచేస్తుంది. చట్టబద్ధమైన సామాజిక భద్రత పథకంలో సభ్యులు కాని వారికి, ఆదాయపన్ను పరిధిలో లేనివారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. ఈ తేదీ తర్వాత కూడా పథకం కొనసాగుతుంది కాని ప్రభుత్వ సహ చందా మాత్రము ఉండదు. చట్టబద్ధమైన సామాజిక భద్రతా పథకంలో సభ్యులు, ఆదాయ పన్ను చెల్లింపుదార్లు ఎపివైలో చేరి కనీస హామీ పింఛను నెలనెలా పొందవచ్చు, కాని వీరికి ప్రభుత్వం సహ చందా లభించదు. చందాదారు తన పేరు మీద ఒక్క ఎపివై ఖాతానే కలిగి ఉండాలి. ఒకే లబ్ధిదారు బహుళ ఖాతాలు తెరవటానికి అంగీకరించరు.

3.2 ఆర్థిక సంవత్సరం చివరలో మాత్రమే ప్రభుత్వం యొక్క సహచందా చందాదారు పొదుపు ఖాతాలో వేస్తారు. అయితే చందాదారు ఆ ఏడాది మొత్తం చందా కట్టిన తర్వాతే ఎపివై ఖాతాకు బ్యాంకు ప్రభుత్వ సహచందాని బదిలీ చేస్తుంది.

## 4. చేరే వయస్సు, చందా కట్టాల్సిన సమయం

ఎపివైలో చేరడానికి కనిష్ఠ వయస్సు 18 ఏళ్ళు. గరిష్ఠ వయస్సు 40 ఏళ్ళు. పథకం నుంచి నిష్క్రమించే మరియు పింఛను లభించే వయస్సు 60.సం॥ అందుచేత చందాదారు కనీసం 20 ఏళ్ళు ఎపివైలో చందా చెల్లించాలి.

## 5. నమోదు, చందా చెల్లింపు

బ్యాంకు ఖాతాలుండి, అర్హత కల్గిన వారందరూ సులభమైన ఒక పేజికి మించని దరఖాస్తును నింపి ఖాతాలో ఆటో డెబిట్ సౌకర్యంతో ఎపివైలో చేరవచ్చు. చందాదారులు చందా చెల్లింపు సమయానికి తగినంత మొత్తాన్ని ఖాతాలో ఉంచాలి. లేనట్లయితే ఆలస్యపు జరిమానా విధించవచ్చు.. నెలవారీ / త్రైమాసిక / అర్ధసంవత్సర చందాను నెలవారీ / త్రైమాసిక / అర్ధసంవత్సరానికి నెల మొదటి తేదీన బ్యాంకు ఖాతాలో జమచేయ్యాలి. ఒక వేళ పొదుపు ఖాతాలో నెలంతా గాని, త్రైమాసికంలో మొదటి నెలంతా గాని, అర్ధసంవత్సరంలో మొదటి నెలంతా గాని తగినంత మొత్తం లేకపోతే దానిని డిఫాల్ట్‌గా భావించడం జరుగుతుంది. ఆలస్యపు చెల్లింపుకు అపరాధ వడ్డీతో కలిపి తర్వాతి నెలలో చందా కట్టవలసి ఉంటుంది. ఒక వేళ అతడు / ఆమె ఈ పథకం కింద వచ్చే ప్రయోజనాల కోసం వారి అర్హతకు సంబంధించి అబద్ధపు ప్రకటన చేసినట్లు ఋజువైతే, ప్రభుత్వ జమ కోల్పోవడమేగాక, ఖాతా సేవల / నిర్వహణల ఖర్చు కూడా చెల్లించాల్సి ఉంటుంది. దీనిలో నమోదుకు కెవైసి గుర్తింపు డాక్యుమెంటుగా ఆధార్‌ను పరిగణిస్తారు. దీర్ఘ కాలంలో లబ్ధిదారులు, జీవిత భాగస్వామి, నామినీలను గుర్తించటానికి, పింఛను హక్కుల వివాదాలు తలెత్తకుండా ఇది తోడ్పడుతుంది. అయితే నమోదు సమయంలో ఇది తప్పనిసరికాదు. చందాదారు నెలవారీ పింఛను రూ. 1000 నుంచి రూ. 5000 కోరుతూ దరఖాస్తు నింపాలి మరియు తగిన మొత్తాన్ని క్రమం తప్పకుండా జమచేయాలి. చందాదారులు జమ దశలో కట్టవలసిన నెలవారీ పింఛను మొత్తాన్ని సమీకరణ దశలో తగ్గించడంగాని, పెంచడంగాని చేసే అవకాశం ఉంది. అయితే ఇలా మార్చే అవకాశం ఏడాదికి ఒక్కసారి ఏప్రిల్ లోనే చేయ్యాలి. ప్రతి చందాదారుకు ఎపివైలో చేరినట్లు రశీదు పత్రము (ఎక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్) ఇస్తారు. దీనిలో హామీ ఇచ్చిన పింఛను మొత్తం, చందా (కాంట్రిబ్యూషన్) చెల్లించే తేదీ, ప్రాన్ నంబరు ( పి.ఆర్.ఎ.ఎస్) మొదలైన వివరాలు తప్పనిసరిగా ఉంటాయి.

## 6. నమోదు సంస్థలు

జాతీయ పింఛను వ్యవస్థ ద్వారా సర్వీసు ప్రొవైడర్లు, స్వావలంబన్ పథకం అగ్రిగేటర్లను చందాదారుల నమోదుకు ఉపయోగించుకోవచ్చు. పిఓపి లేదా అగ్రిగేటర్స్‌గా బ్యాంకులు బిజినెస్ కరస్పాండెంట్ల (బిసిలు) ను / ప్రస్తుత నాన్ బ్యాంకింగ్ అగ్రిగేటర్లు, మైక్రోఫైనాన్స్ సంస్థలు (ఎం ఎఫ్ ఐలు) మొ॥ ఉపయోగించుకొని ఎపివై చందాదారులను చేర్చుకోవచ్చును. కాలక్రమంలో సిబిఎస్‌ప్లాట్‌ఫాం కింద ఉన్న పోస్టాఫీసులను ఎపివై సేవలందించే సర్వీస్‌ప్రొవైడరుగా ఆమోదించవచ్చును. ఎపివై కింద చందాదారు ఖాతాలను సమీకరించినందుకు బ్యాంకులు / పోస్టాఫీసులకు ప్రోత్సాహకాలు ఇస్తారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలను బ్యాంకులు ప్రభుత్వాన్ని సంప్రదించి ఎప్పటికప్పుడు పిఎఫ్ఆర్‌డిఏ నిర్దేశించిన నిష్పత్తిలో బిసిలు/ఎంఎఫ్ఐలు/ నాన్ బ్యాంకింగ్ అగ్రిగేటర్లుతో పంచుకోవచ్చు. ఒక్కో చందాదారు తర్వాతి సంవత్సరాలలో కొనసాగినందుకు బ్యాంకులకు / పోస్టాఫీసులకు ప్రోత్సాహకాలు చెల్లిస్తారు. దానిని ప్రభుత్వంలో సంప్రదించి పిఎఫ్అర్‌డిఏ నిర్ణయిస్తుంది లేదా మారుస్తుంది. బ్యాంకులకు / పోస్టాఫీసులకు ముందుగా నోటీసు ఇస్తారు.

7. ఎపివై నిర్వహణ విధానం

7.1 ఇది భారత ప్రభుత్వ పథకం. దీనిని పిఎఫ్ఆర్‌డిఏ నిర్వహిస్తుంది. ఎపివై చందాదారుల నమోదుకు ఎన్‌పిఎస్ సంస్థను వినియోగించుకోవచ్చు.

7.2 రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చందా సమకూర్చి తమ దగ్గర పనిచేసే అంగన్‌వాడి, ఆశ, నిర్మాణ కార్మికులు మొ॥ వారిని చందాదారులుగా చేరడానికి వృద్ధాప్యరక్షణ పొందడానికి ప్రోత్సహించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అదనపు మొత్తాన్ని చందాదారు పిఆర్ఎఎన్ కింద ఉంచి కాలపరిమితి ముగిసేవరకూ అదనపు సంపద క్రింద జాగ్రత్త చేస్తారు. 60 ఏళ్ళ వయస్సులో పథకం పూర్తయిన తర్వాత పెంచిన పింఛను ప్రయోజనంగా ఈ అదనపు మొత్తాన్ని చందాదారుకు ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సహ చందా ఎపివై పథకం కింద చేసే సహచందాను పోలి ఉండాలి.

## 8. ఎపివైకి నిధులు

ప్రభుత్వం ఎపివైకి కింద విధమైన నిధుల సహాయం చేస్తుంది.

(ఎ) చందాదారులకు కనీస పింఛను హామీ

(బి) అర్హులైన చందాదారులకు మొత్తం సంవత్సరపు చందాలో 50%గాని ఏడాదికి రూ. 1000/-గాని ఏది తక్కువైతే అది ఇస్తుంది,

(సి) ఎపివైలో చేరమని ప్రజలను ప్రోత్సహించే ప్రచార, అభివృద్ధి కార్యకలాపాలకు అయ్యే ఖర్చులను తిరిగి చెల్లిస్తుంది. చందా సేకరణ సంస్థలకు ప్రోత్సాహకాలను ఇస్తుంది.

**9. ప్రస్తుత స్వావలంబన చందాదారులు ఎపివైకి మారుట**

9.1 ప్రస్తుతం స్వావలంబన చందాదారు, అర్హుడైతే ఎపివై పథకంలో, కావాలంటే తిరిగి వెళ్ళిపోయే అవకాశంతో చేరవచ్చు, కొత్త పథకంలోకి మారే వారి కోసం అగ్రిగేటర్ చందాదారులు మారే ప్రక్రియను పూర్తి చేస్తారు. చందాదారులు కూడా తమ స్వావలంబన్ ఖాతాను ఎపివైలోకి మార్చుకొనడానికి పిఆర్ఎఆన్ వివరాలతో సమీపంలోని అధీకృత బ్యాంకు శాఖను సంప్రదించవచ్చు. అయితే ఎపివైలో ప్రభుత్వం అందరు చందాదారులకు సమకూర్చే మొత్తం 5 ఏళ్ళు మించి ఉండదు. దీనిలో ఒక వేళ స్వావలంబన్ లబ్ధిదారుగా ఒక ఏడాది ఉండి తరువాత ఎపివైలో చేరితే ప్రభుత్వం స్వావలంబన్ పథకం క్రింద ఒక సం॥ సహ మొత్తంతో కలిపి మరో 4ఏళ్ళు మాత్రమే ఎపివై సహ చందా అందుతుంది. ప్రస్తుత స్వావలంబన్ లబ్ధిదారులు ఎపివై నుంచి వెళ్ళిపోతే అర్హులైతే 2016-17 వరకే ప్రభుత్వ సహ చందాని పొందుతారు, ఎన్‌పిఎస్ స్వావలంబన్ ఖాతా మాత్రం ఆ పథకం క్రింద వారికి 60 ఏళ్ళు నిండే వరకు కొనసాగుతుంది.

9.2 18 – 40 ఏళ్ళ మధ్య వయసున్న ప్రస్తుత స్వావలంబన్ చందాదారు జమచేసిన మొత్తాన్ని వారు ఎపివైకి మారితే అదే పి.ఆర్.ఎ.ఎన్ కింద పథకం నించి బయటకు వెళ్లిపోయే వరకు చందాదారు అదనపు సంపదగా ఉంచుతారు. ఈ అదనపు మొత్తాన్ని పెంచిన పింఛను ప్రయోజనంగా కాని, ఒకే సారి తీసుకోవడానికి గాని ఇస్తారు. 40 ఏళ్ళు దాటిన స్వావలంబన్ చందాదారులు ఈ పథకంలో కొనసాగడం ఇష్టం లేకపోతే స్వావలంబన్ నుంచి వారు జమచేసిన మొత్తాన్ని ఒకే సారి తీసుకొని పథకం నుంచి వెళ్ళిపోవడంగాని, 60 ఏళ్ళ వరకూ పథకంలో కొనసాగితే యాన్యుటీ అర్హత లభిస్తుంది.

**10. ఆలస్యంగా చేసిన జమకు అపరాధ వడ్డీ**

10.1 ఎపివైలో చందాదారు నెలవారీగా, త్రైమాసికవారీగా, అర్ధ సంవత్సరం వారీగా చందా చెల్లించే వీలుంది. ఆలస్యంగా చేసే చెల్లింపులకు అదనపు మొత్తాన్ని బ్యాంకులు వసూలు చెయ్యాలి. ఆలస్యంగా చేసిన చెల్లింపులకు కట్టవలసిన అపరాధ వడ్డీ గురించి కింద ఇచ్చాము.

**ఆలస్యంగా చెల్లించిన వాయిదాకు అపరాధ వడ్డీ:** ఆలస్యమైన నెలవారీ చెల్లింపు ఒక్కోదానికి రూ. 100/-కు మరియు భాగానికి నెలకు రూ.1/- అపరాధ వడ్డీగా చెల్లించాలి.

ఆలస్యమైన అపరాధ త్రైమాసిక / అర్ధసంవత్సర చెల్లింపులకు ఇదే విధంగా వడ్డీని వసూలు చెయ్యాలి. ఇలా వచ్చిన వడ్డీని చందాదారు పింఛను మూలనిధిలో భాగంగా ఉంటుంది.

10.2 చందా మొత్తాన్ని చెల్లించడం ఆపివేసినప్పుడు, ఖాతా నిర్వహణ ఖర్చులు, ఫీజు మిలహాయించినపుడు ఖాతాలో సొమ్ము జీరో అయితే ఖాతాను వెంటనే మూసేయడం జరుగుతుంది. ప్రభుత్వ సహ చందా పొందిన చందాదారు ఖాతాలో ప్రభుత్వ చందాని చందాదారు మూలనిధి నుంచి తీసివేసి నిర్వహణ ఖర్చులు, ఫీజు మినహాయించినపుడు ఖాతాలో సొమ్ము లేకపోతే ఖాతాను జీరోగా పరిగణిస్తారు. ఇలాంటపుడు ప్రభుత్వ చందాని తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేస్తారు. ఖాతాలో సొమ్ము ఉన్నాగాని, చందాదారు వాయిదా చెల్లింపును ఆపేసి ఖాతా మూసేయాలనుకుంటే, విరమణ నిబంధనల ప్రకారం డబ్బు చెల్లిస్తారు. అయితే, ఖాతాలో సొమ్ము జీరో కాకుండా ఉండి, చందాదారు ఆలస్యంగా చందా చెల్లిస్తున్నట్లయితే కట్టవలసిన సొమ్ముతో పాటు అపరాధి వడ్డీని కూడా చెల్లించి పేరా 10.1లోను, పేరా 11 లోను చెప్పిన విధంగా పథకంలో కొనసాగవచ్చు.

**ఎపివై రుసుము, ఫీజుల పట్టిక – జాతీయ పింఛన్ వ్యవస్థ యొక్క మధ్యవర్తుల ఖాతా నిర్వహణ ఖర్చులు, రుసుములు ఆ విధంగా ఉన్నాయి.**

| మధ్యవర్తి | రుసుము శీర్షిక | సేవా రుసుము | సేకరించే విధానం |
|---|---|---|---|
| పాయింట్స్ ఆఫ్ ప్రెజన్స్ | (1) చందాదారు ఆరంభ రిజిస్ట్రేషను<br>(2) తరువాత కొనసాగడం | రూ. 120/- నుంచి 150/- చందాదారుల సంఖ్యను బట్టి రూ. 100/- ఏడాదికి ఒక చందాదారుకి | స్వావలంబన్ పద్ధతిలో ఎపివై ప్రచారానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహక రుసుము |
| కేంద్ర రికార్డు నిర్వహణ సంస్థలు | (1) ఖాతా తెరవడానికయ్యే రుసుము<br>(2) ఖాతా నిర్వహణ రుసుము | రూ. 15/- ఏడాదికి ఒక ఖాతాకు<br>రూ. 40/- ఏడాదికి ఒక ఖాతాకు | యూనిట్ల రద్దు |
| పింఛను నిధి మేనేజర్లు | పెట్టుబడి నిర్వహణ ఫీజు | 0.0102% ఎయూఎమ్‌లో ఏడాదికి | నికర అస్తి విలువలో సర్దుబాటు చేయడం జరుగుతుంది. |
| సంరక్షకుడు | పెట్టుబడి నిర్వహణ ఫీజు | 0.0075% ఎలక్ట్రానిక్, మరియు 0.05% ఏడాదికి ఎయూఎమ్ భౌతిక విభాగానికి | నికర అస్తి విలువలో సర్దుబాటు చేయడం జరుగుతుంది. |

**11. ఆలస్యపు చెల్లింపులకు చందాలు రాబట్టుకొనడం**

11.1 చందాదారు పొదుపు ఖాతా నుంచి చందా మొత్తం చెల్లింపు జరిగే వరకూ, గడువు తేదీ నుంచి ఎపివై మాడ్యూల్ డిమాండ్ చేస్తూనే ఉంటుంది.

11.2 నెలకి / మూడునెలలకు / అర్ధసంవత్సరానికి కట్టే చందాకు, నెలవారీకి నెలలో ఏరోజైనా గాని, త్రైమాసికంలో మొదటినెలలోగాని, అర్ధసంవత్సరం మొదటినెలలోగాని నెలాఖరు దాకా గడువు తేదీ ఉంటుంది, అంటే చందాలను ఖాతాలో సొమ్ము ఉన్నపుడు నెలలో ఏరోజైనాగాని, త్రైమాసికంలో మొదటి నెలలోగాని / అర్ధసంవత్సరంలో మొదటి నెలలోనైనా ఖాతా నుంచి మినహాయించు కొనవచ్చును.

11.3 నెలకు/త్రైమాసిక/అర్ధసంవత్సర చందాను ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ బేసిస్‌లో ఖాతా నుంచి జమ చేస్తారు. బాకీపడిన చందాను మొదటగా పైన పేర్కొన్న రుసుములతో సహా రికవర్ చేయడం జరుగుతుంది.

11.4 నిధుల లభ్యతను బట్టి ఒకటికన్న ఎక్కువ నెలవారి/త్రైమాసిక/అర్ధసంవత్సర చందా బకాయిలను, రికవర్ చేస్తారు. అన్ని సంధర్భాలలోనూ చందాను, రుసుములతో సహా రికవర్ చేస్తారు. ఇది బ్యాంకుల అంతర్గత ప్రక్రియ బకాయిపడిన మొత్తాన్ని వచ్చిన నిధులను వచ్చినట్లుగా బ్యాంకు బకాయి చందాకు జమ చేస్తుంది.

**12. ఎపివై చందాల పెట్టుబడి**

ఎపివైలో సేకరించిన మొత్తాన్ని ప్రభుత్వం నిర్దేశించిన పెట్టుబడి పద్ధతి ప్రకారం పిఎఫ్ఆర్‌డిఏచే నియమించిన పింఛన్ ఫండులు నిర్వహిస్తాయి. చందాదారుకు పెట్టుబడి విధానాన్నిగాని, పింఛను ఫండ్‌ను గాని ఎంపిక చేసుకునే అవకాశం లేదు.

**13. చందాదారులకు నిరంతర సమాచార చేరవేత**

13.1 పిఆర్ఎఎన్ పనిచేయడం గురించి, ఖాతాలో నిలవ, చందా జమ మొ॥ వాటి గురించి ఎపివై చందాదారులకు ఎస్ఎంఎస్‌ల ద్వారా తెలియచేస్తారు. చందాదారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్థికేతర వివరాలను అంటే నామినీ పేరు, చిరునామా, ఫోన్ నెంబరు మొ॥ మార్చుకోవచ్చు.

13.2 ఎపివై చందాదారులందరూ వారి మొబైల్‌తో అనుసంధానించబడి ఉంటారు. వారు చందా కట్టినపుడు, ఖాతా నుంచి చందా ఆటోడెబిట్ అయినప్పుడు, ఖాతాలో నిల్వ గురించి వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందుతుంది.

**14 విరమించుకోవడం, పింఛను చెల్లింపు**

14.1 60 ఏళ్ళు నిండిన తర్వాత ఖాతా ఉన్న బ్యాంకులో నెలవారీ కనీస పింఛను గాని, పెట్టుబడి ప్రయోజనాలు, ఎపివైలో హామీ ఇచ్చిన ప్రయోజనాల కన్న ఎక్కువుంటే అధిక నెలవారీ పింఛనుగాని తీసుకొనడానికి బ్యాంకుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు. అదే మొత్తాన్ని చందాదారు మరణిస్తే భార్య/భర్త (డిఫాల్ట్ నామినీ)కి చెల్లిస్తారు. నామినీ కూడా చందాదారు 60 ఏళ్ళు వచ్చే వరకు జమ ఐన మూల నిధిని చందాదారు, భార్య/భర్త ఇద్దరు మరణించిన సందర్భంలో పొందటానికి అర్హులు.

14.2 60 ఏళ్ళలోపు పథకం నుంచి విరమించుకొనటానికి అనుమతించరు. అసాధారణ పరిస్థితుల్లో అంటే లబ్ధిదారు మృతి చెందినపుడు గానీ ప్రాణాంతక వ్యాధి వచ్చినపుడు గానిఅనుమతి లభించవచ్చు.

14.3 పైన 14.2లో పేర్కొన్న షరతులకు లోబడి చందాదారు ఎపివైలో ప్రభుత్వ సహ చందాను పొంది, భవిష్యత్తులో ఎపివై నుంచి వైదొలగాలని స్వచ్ఛందంగా నిర్ణయించుకొంటే, అతడు ఎపివైలో కట్టిన చందాను, దానిపై వచ్చిన వడ్డీని నిర్వహణ ఖర్చులు మినహాయించుకొని ఇస్తారు. ప్రభుత్వ సహ చందాను, దాని పై వచ్చిన వడ్డీని పథకం నుంచి వైదొలగిన చందాదారుకు ఇవ్వరు.

**15. చేరే వయస్సు, చందాస్థాయిలు, నెలవారీ పింఛను, చందాదారు నామినీకి మూలనిధి తిరిగి చెల్లించడం.**

15.1 నెలవారీ/త్రైమాసిక/అర్ధసంవత్సర చందా స్థాయిలు, చందాదారుకి వారి భార్య/భర్తకు నెలవారీ కనీస పింఛను, చందాదారు నామినీకి మూలనిధి చెల్లింపు, చందా కట్టే కాలవ్యవధి అనుబంధం-1లో ఇవ్వబడింది. ఉదాహరణకు చందాదారు 18 ఏళ్ళ వయసులో పథకంలో చేరితే నెలకు రూ.1000 నుంచి రూ. 5000 పింఛను కోసం చందాదారు నెలనెలా రూ.42 నుంచి రూ. 210 వరకు కట్టాలి. ఇదే పింఛను స్థాయిలకు, చందాదారు 40 ఏళ్ళ వయసులో చేరితే గనుక నెలకు రూ. 291/- నుంచి రూ. 1454/- మధ్య చందా కట్టాలి.

(డా. శశాంక్ సక్సేనా)

ఆర్థిక సలహాదారు

వివిధ వయస్సులలో ఎపివైలో చేరే వారికి, వివిధ పింఛను కనీస హామీ మొత్తములను పొందటానికి నెల/త్రైమాసిక/అర్ధసంవత్సర చందా వివరాలు

| | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 1000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 2000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 3000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 4000/- | | | హామీ ఇచ్చిన నెలవారీ కనీస పింఛను రూ. 5000/- | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| నామినీకి మూలనిధి చెల్లింపు | | రూ. 1.7 లక్షలు | | | రూ. 3.4 లక్షలు | | | రూ. 5.1 లక్షలు | | | రూ. 6.8 లక్షలు | | | రూ. 8.5 లక్షలు | | |
| చేరేనాటికి వయస్సు | కట్టే సమయం | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా | నెలవారీ చందా | త్రైమాసిక చందా | అర్ధసంవత్సర చందా |
| 18 | 42 | 42 | 127 | 256 | 84 | 254 | 512 | 126 | 381 | 769 | 168 | 507 | 1025 | 210 | 634 | 1281 |
| 19 | 41 | 46 | 139 | 281 | 92 | 278 | 561 | 138 | 417 | 842 | 183 | 553 | 1116 | 228 | 689 | 1391 |
| 20 | 40 | 50 | 151 | 305 | 100 | 302 | 610 | 150 | 453 | 915 | 198 | 598 | 1208 | 248 | 749 | 1513 |
| 21 | 39 | 54 | 163 | 329 | 108 | 326 | 659 | 162 | 489 | 988 | 215 | 649 | 1312 | 269 | 812 | 1641 |
| 22 | 38 | 59 | 178 | 360 | 117 | 353 | 714 | 177 | 535 | 1080 | 234 | 707 | 1428 | 292 | 882 | 1781 |
| 23 | 37 | 64 | 193 | 390 | 127 | 384 | 775 | 192 | 580 | 1171 | 254 | 767 | 1550 | 318 | 960 | 1940 |
| 24 | 36 | 70 | 211 | 427 | 139 | 420 | 848 | 208 | 628 | 1269 | 277 | 837 | 1690 | 346 | 1045 | 2111 |
| 25 | 35 | 76 | 230 | 464 | 151 | 456 | 921 | 226 | 683 | 1379 | 301 | 909 | 1836 | 376 | 1136 | 2294 |
| 26 | 34 | 82 | 248 | 500 | 164 | 495 | 1001 | 246 | 743 | 1501 | 327 | 988 | 1995 | 409 | 1235 | 2495 |
| 27 | 33 | 90 | 272 | 549 | 178 | 538 | 1086 | 268 | 809 | 1635 | 356 | 1075 | 2172 | 446 | 1347 | 2721 |
| 28 | 32 | 97 | 293 | 592 | 194 | 586 | 1184 | 292 | 882 | 1781 | 388 | 1172 | 2367 | 485 | 1465 | 2959 |
| 29 | 31 | 106 | 320 | 647 | 212 | 640 | 1293 | 318 | 960 | 1940 | 423 | 1277 | 2581 | 529 | 1598 | 3227 |
| 30 | 30 | 116 | 350 | 708 | 231 | 698 | 1409 | 347 | 1048 | 2117 | 462 | 1395 | 2819 | 577 | 1743 | 3520 |
| 31 | 29 | 126 | 381 | 769 | 252 | 761 | 1537 | 379 | 1145 | 2312 | 504 | 1522 | 3075 | 630 | 1903 | 3844 |
| 32 | 28 | 138 | 417 | 842 | 276 | 834 | 1684 | 414 | 1250 | 2526 | 551 | 1664 | 3362 | 689 | 2081 | 4204 |
| 33 | 27 | 151 | 456 | 921 | 302 | 912 | 1842 | 453 | 1368 | 2764 | 602 | 1818 | 3673 | 752 | 2271 | 4588 |
| 34 | 26 | 165 | 498 | 1007 | 330 | 997 | 2013 | 495 | 1495 | 3020 | 659 | 1990 | 4020 | 824 | 2489 | 5027 |
| 35 | 25 | 181 | 547 | 1104 | 362 | 1093 | 2209 | 543 | 1640 | 3313 | 722 | 2180 | 4405 | 902 | 2724 | 5503 |
| 36 | 24 | 198 | 598 | 1208 | 396 | 1196 | 2416 | 594 | 1794 | 3624 | 792 | 2392 | 4832 | 990 | 2990 | 6040 |
| 37 | 23 | 218 | 658 | 1330 | 436 | 1317 | 2660 | 654 | 1975 | 3990 | 870 | 2627 | 5308 | 1087 | 3283 | 6632 |
| 38 | 22 | 240 | 725 | 1464 | 480 | 1450 | 2928 | 720 | 2174 | 4393 | 957 | 2890 | 5839 | 1196 | 3612 | 7297 |
| 39 | 21 | 264 | 797 | 1611 | 528 | 1595 | 3221 | 792 | 2392 | 4832 | 1054 | 3183 | 6430 | 1318 | 3980 | 8041 |
| 40 | 20 | 291 | 879 | 1775 | 582 | 1758 | 3551 | 873 | 2636 | 5326 | 1164 | 3515 | 7101 | 1454 | 4391 | 8871 |